




డాక్టర్ మువ్వా కొండయ్యను కలిసిన బివి రాఘవులు

ప్రజాశక్తి-కందుకూరు: సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ మువ్వా కొండయ్యను సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు బుధవారం కలిశారు. డాక్టర్ మువ్వా కొండయ్య అనారోగ్య కారణాలవల్ల కందుకూరు పట్టణం సింహాద్రి నగర్ లోని తన నివాసంలో గత కొద్దిరోజులుగా ఉంటున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా బివి రాఘవులు తన స్వగ్రామమైన కందుకూరు మండలం పెద్దమోపాడు గ్రామానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాఘవులు డాక్టర్ మువ్వా కొండయ్య ఇంటికెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు ఆయనతో మాట్లాడారు. ఆయన వెంట డాక్టర్ బి నర్సింగరావు, చిడిపోతు గాంధీ, సుధాకర్ తదితరులున్నారు.



డాక్టర్‌ను కలిసిన పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రభుత్వానికి వ్యాపారులు ఝలక్..!

ప్రభుత్వానికి పండుగ పూట కొందరు వ్యాపారులు ఝలక్ ఇచ్చారు.. సేల్ ట్యాక్స్... జిఎస్‌టి ఎగనామం పెట్టడానికి సిద్ధమయ్యారు.. ఫోన్ పే..జీ పే..లను నిలుపుదల చేశారు. వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంక్రాంతి కావడంతో పేద, మధ్య తరగతి ప్రజలు దుస్తులు, వస్తువులు, ఐస్ క్రీమ్స్, గృహోపకరణాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. మూడ్రోజుల నుంచి కొందరు వ్యాపారులు కేవలం నగదు మాత్రమే తీసుకున్నారు. ఫోన్ పే, జీ పే అనుమతించకపోవడంతో నిరాశపడ్డారు. అధికారులు ఈ విషయాలు పట్టించుకోకపోవడంతో పండుగ పూట జరిగిన వ్యాపారాల్లో ప్రభుత్వానికి రావాల్సిన టాక్స్‌కు ఎగనామం పెట్టగా, వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వానికి పండుగ పూట కొందరు వ్యాపారులు పంగనామాలు పెట్టారు. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నారు. పిండి, బట్ట, గృహోపకరణాలు, ఏ వస్తువు కొనుగోలు చేసినప్పటికీ ముక్కు పిండి జిఎస్‌టి వసూలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి నేరుగా బిల్లులోనే ఇస్తున్నారు. కంప్యూటర్ బిల్లులు ఇస్తే అందులో ఖచ్చితంగా జిఎస్‌టి చూపించాల్సి ఉంటుంది. ఫోన్ ప్లే, జీ పే ఉపయోగించి బిల్లు చెల్లిస్తే అది అకౌంట్ బుల్ అవుతోంది. ఇది సరిగా అమలు జరుగుతుందా లేదా అనే విషయాలను జిఎస్‌టి, సేల్ ట్యాక్స్ అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. జిల్లా వ్యాపితంగా ప్రస్తుత సంక్రాంతి పండుగ రోజుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ పనులు ముగియక పోవడంతో పొలాల్లోనే ధాన్యం ఉంది. పండుగ రావడంతో అప్పులు చేసి, గ్రామీణ ప్రాంత ప్రజలు నెల్లూరు తోపాటు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, ఇతర పట్టణాల్లో వస్తువులు కొనుగోలు చేశారు. కొందరు వ్యాపారులు కంప్యూటర్ బిల్లులు ఇవ్వలేదు. అసలు బిల్లులే ఇవ్వకుండా చిత్తుకాగితం పై బిల్లులు రాసి తీసుకున్నారు. గృహోపకరణాలు, వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరుకుల దుకాణాలు, ఐస్ క్రీమ్ సెంటర్లలో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. నగరంలోని ట్రంకురోడ్డు, గాంధీబొమ్మ, స్టోన్‌హౌస్ పేట, కాపు వీధి, చిన్నబజార్, పెద్ద బజార్ కేంద్రాల్లో ఎక్కువ మంది వ్యాపారులు ట్యాక్స్‌లు లేకుండా భారీ



నెల్లూరులోని బాబు ఐస్‌క్రీమ్ షాపు

◆ సేల్ ట్యాక్స్..జిఎస్‌టి ఎగనామం
◆ ఫోన్‌పే..జీ పే..నోవర్క్

మొత్తంలో వసూళ్ళు చేశారు. వస్త్ర దుకాణదారులు బిల్లులు ఇవ్వకుండా అధిక మొత్తంలో నగదు వసూళ్ళు చేశారు. గాంధీబొమ్మ సెంటర్‌లోని ఐస్‌క్రీమ్ సెంటర్ పండుగ పూట పెద్ద ఎత్తున వ్యాపారం సాగుతోంది. కొందరు ఐస్‌క్రీమ్ ప్రియులు కుటుంబాలతో వెళ్లిన తరువాత ఫోన్‌పే, జీపే పనిచేయవు, నగదు చెల్లించాలని పెండింగ్ పెట్టినట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో నగదు చెల్లిస్తే సేల్‌ట్యాక్స్, జిఎస్‌టి చెల్లించాల్సి వస్తుందని భావించి మొత్తంగా నొక్కేశారు. ఇక్కడ ప్రజల నుంచి అధిక మొత్తంలో నగదు తీసుకున్నట్లు తెలిసింది. పండుగ పూట కొందరు వ్యాపారులు చేసిన పనికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిఎస్‌టిల గురించి మాట్లాడక పోయినా ఆన్‌లైన్ నగదు చెల్లింపునకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుండగా, దానిలోనూ మెలికపెట్టడంతో మతలబ్ ఏమిటో అధికారులు తేల్చాల్సి ఉంది. అధికారులు దీనిపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు..



బుచ్చిలో మాట్లాడుతున్న సిఐ

యువకులకు అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం మితిమీరిన వేగంతో హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి సిఐ శ్రీనివాసులు రెడ్డి అవగాహన కల్పించారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామర మడుగు గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం సుమారు 200 మంది వాహనదారులకు సిఐ శ్రీనివాసులు రెడ్డి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని, అతి వేగంగా డ్రైవింగ్ చేయకూడదని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి మెదడు పనితీరు తగ్గుతుందని గమ్యం చేరే దాకా నమ్మకం ఉండదన్నారు. కనుక మద్యం సేవించి వాహనాలు నడపకూడదని యువకులకు సూచించారు. ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా వాహనాలు నడిపితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

రోడ్డు రవాణా నిబంధనల మేరకు వాహనాలు నడపాలని గుడ్లూరు సిఐ బంగారం ఎస్ఐ వెంకట్రావు వాహన సోదరికి తెలియజేశారు భద్రత వారోత్సవాలు సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో వాహన డ్రైవర్లకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ రాదన్నారు. అతివేగంగా నడపకుండా ప్రయాణకులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చాలని సిఐ మంగారావు అన్నారు. వాహన చోదకుల దగ్గర విధిగా పర్మెంటు లైసెన్సు తదితర పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. రోడ్డు నిబంధనల ప్రకారం వాహనాలు నడపా లన్నారు. 40 మంది ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహన సేవకులు పాల్గొన్నారు. సిఐటియు మండల కన్వీనర్ కె.వెంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల పున:నిర్మాణానికి కృషి



ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలోని పురాతన దేవాలయాలను పున నిర్మించి జీర్ణోద్ధరణ చేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నగరంలోని ధర్మరాజు ఆలయం, శివాలయం లను పరిశీలించారు. దేవాదాయ, మున్సిపల్ అధికారులతో శివాలయ పునర్నిర్మాణం గురించి చర్చించారు. అనంతరం శివాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, నగరంలో నవాబు పేట లోని పురాతన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయం, ధర్మరాజు దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. గతంలో శివాలయ పునర్నిర్మాణం కోసం అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ, కనీసం నిర్మాణ పనులు టెండర్ దశ కూడా దాటలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎటువంటి దేవాలయాలనైనా పున: నిర్మించాలంటే ఆగమపండితుల సలహా మేరకే చేయాలని నిర్ణయించామన్నారు. ఆగమ పండితులు, ఆలయ స్తపతులు, ఆగమోక్త నియమాలు, అధికారుల అధ్యయనాలు, అందరి సూచనలు సలహాలు మేరకు పునర్నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ధర్మరాజు దేవాలయం పరిసరాలను పరిశీలించామని, అనేక ఏళ్లుగా 24 కుటుంబాల వారు దేవాలయ భూముల్లోనే నివాసముంటున్నందున, కోర్టు ఆదేశాల మేరకు వారికి వేరే ప్రదేశంలో కలెక్టర్ ద్వారా ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ఐదు మాసాలుగా అనేకసార్లు నెల్లూరు నగరంలోని పురాతన దేవాలయాలను ఆధునికరించాలని భావించి తదనుగుణంగా చర్చలు చేపడుతున్నామన్నారు. దేవాలయాల పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి, నిర్ణీత కాల పరిమితి పెట్టుకొని పూర్తి చేస్తామన్నారు. అన్ని పనులు ప్రణాళిక బద్ధంగా చేపడతామన్నారు. దేవాలయాల పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరుకు కృషి చేసిన సహచర మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లూరు నగర ప్రజల తరఫున కృతజ్ఞతలన్నారు. అదేవిధంగా కోర్టు వివాదంలో ఉన్న ధర్మరాజు దేవాలయ భూముల ఆక్రమణ సమస్య ను పరిష్కరించిన తర్వాతే వారిని ఖాళీ చేయించడం జరుగుతుందన్నారు. ఎవరినీ ఎటువంటి ఇబ్బంది పెట్టే ఉద్దేశాలు లేవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ ఓవి నందన్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, దేవాలయ ఈఓ కవిత, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-నెల్లూరు: నగర నియోజకవర్గ పరిధిలోని నాలుగో డివిజన్లోని మైపాడు గేట్ సెంటర్‌లో కనుమ తెప్పోత్సవం సందర్భంగా డివైఎఫ్ఐ నగర్ కమిటీ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి పి నరసింహ మాట్లాడుతూ కనుమ పండుగ సందర్భంగా మైపాడు గేట్ సెంటర్ నందు నిర్వహిస్తున్న తెప్పోత్సవంలో భాగంగా శ్రీవైభయ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు దాహం తీర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజా పోరాటాలనే కాకుండా వరదలు వచ్చినప్పుడు కరోనా లాంటి విపత్తు సమయంలోను రక్త దానం చేసి ప్రజల ప్రాణాల కాపాడు లోనూ స్వాతంత్ర సమరయోధుల జయంతుల వర్ధంతి సందర్భంగా అనేక రకాలుగా ప్రజలకు సేవ చేయడంలోనూ డివైఎఫ్ఐ యువజన సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. సంక్రాంతి సందర్భంగా యువత లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చిన్న చిన్న ఆటల పోటీలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలా కాకుండా పంచమార్గం వైపు నడవాలని యువత ఎప్పుడు ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సభ్యులకు పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు యువతకు ఇచ్చిన మెగా డీఎస్సీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటివాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర్ కమిటీ సభ్యులు సురేంద్ర ,శేఖర్ ,పవన్, సందీప్ ,మట్టి పార్టీ శీనయ్య ,సిపిఎం ఆరవ డివిజన్ శాఖ కార్యదర్శి కె.చంద్రయ్య, నాయకులు రాంబాబు, నాలుగో డివిజన్ శాఖ సభ్యులు ఎస్‌కె రావూఫ్, సలాం తదితరులు పాల్గొన్నారు.

డాక్టరు రమాదేవి మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అనేక సంవత్సరాలు పాటు జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారిగా, డిఎంహెచ్ఓ గా జిల్లా స్థాయిలో పలు పదవులు నిర్వహించి నిజాయతీ కలిగిన ఉత్తమ అధికారిగా వ్యవహరించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బాపట్ల జిల్లా అదనపు వైద్యారోగ్య శాఖ అధికారిగా ఆగస్టులో రిటైర్డ్ కాబడిన డాక్టర్ సివి రమాదేవి తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. ఈ సమాచారం వైద్య ఆరోగ్య శాఖలోని అధికారులు ఉద్యోగులను విస్మయానికి గురి చేసిందని, అందరితో మంచిగా ఉంటూ ఎవరిని నొప్పించక మంచిగా వ్యవహరించే అధికారిగా పేరు తెచ్చుకున్నారని ఏపీ ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా సెక్రెటరీ బి కమల్ కిరణ్ ఆమె మరణానికి సంతాపం ప్రకటించడం తోపాటు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

క్రీడాస్ఫూర్తి అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా 8వ సారి తెప్పలు పోటీలను నిర్వహించడం క్రీడా స్ఫూర్తి నింపి బహుమతులు అందించడం అభినందనీయమని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్, లేక్ వ్యూ కాలనీ, స్వర్ణాల చెరువులో స్థానిక టిడిపి నాయకులు బర్నాబాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెప్పల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విశేష స్పందన కనిపించింది. ఈ పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి నాయకులు గిరిధర్‌రెడ్డి, సినీ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సహజంగా రాజకీయ నాయకులు పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం, సమాజాభివృద్ధికి అవసరమైన పనులు నిర్వహించడం, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే దిశగా పనిచేస్తుంటారన్నారు. అదే విధంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ క్రమంలో మన సంస్కృతితో దగ్గర సంబంధం ఉండి అంతరించి పోతున్న పోటీలల్లో పడవ, తెప్పల పోటీలు ఒకటన్నారు. అటువంటి క్రీడలను గుర్తించి భారతీయ సంస్కృతిని కాపాడుకునేవిధంగా క్రీడా పోటీలను స్థానిక నాయకులు నిర్వహించడం అభినంద నీయమన్నారు. జిల్లాలో ఎక్కడలేనివిధంగా స్వర్ణాల చెరువులో తెప్పల పోటీలను నిర్వహించుకోవడం ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా కన్నులవిందుగా జరిగిన ఈ పోటీలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెప్పల పోటీల్లో అత్యంత ప్రతిభను కనపరిచిన ఇండ్ల రాంబాబుకు నగదు ప్రోత్సహక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న గిరిధర్‌రెడ్డి

శ్మశాన వాటికకు నామకరణం చేస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు: ఇక్కడ శివుడు తాండవం చేసే ప్రదేశం కాబట్టి ఓ మంచి ఆలయాన్ని నిర్మించడంతోపాటు, శ్మశాన వాటికకు మంచి నామకరణం చేస్తామని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి.నారాయణలు బోడిగాడి తోట శ్మశాన వాటిక ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక మైపాడు రోడ్డు పాత చెక్‌పోస్టు ప్రాంతం లోని బోడిగోడి తోట శ్మశాన వాటిక ను మంత్రి నారాయణ తో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ.. పెద్దల పండుగ రోజున ఈ శ్మశాన వాటికలో ఎవరినైతే పూడ్చు చేసి సమాధి కట్టుకుంటారో ఆ వేలాది కుటుంబాలు ఈరోజున ఇక్కడికి వచ్చి వాళ్ల వారిని స్మరించుకొని ఆ సమాధులను పూల అలంకరణ చేసుకొని వాళ్లని ఒకసారి గుర్తు చేసుకుని వాళ్ల ఆశీస్సులు తీసుకు వెళ్లడం ఇక్కడ ఆనవాయితీగా జరుగుతుందన్నారు. గతంలో తన సోదరుడు ఆనం వివేకానంద రెడ్డి శాసనసభ్యులుగా, చైర్మన్ గా ఉన్నప్పుడు బోడిగాడి తోట అనే పేరు మార్చి ఓ మంచి నామకరణం చేయాలని బావించామని, ఆయన కాలం చేయడంతో ప్రస్తుతం స్థానికులు తిరిగి మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. బోడిగాడి తోట శ్మశాన వాటిక నగరానికి ఒకప్పుడు దూరంగా ఉండేదని, ఇది ఇప్పుడు నగరంలో భాగమైందన్నారు. ఈ ప్రాంతంలో అతిపెద్ద శ్మశాన వాటిక పూర్వపు రోజులు నుండి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తుందన్నారు. వచ్చే ,సంక్రాంతికి మంచి నామకరణంతో నూతన ఒరవడితో ఇక్కడ పూజలు చేసుకునే ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.



మంత్రులు ఆనం,నారాయణ

అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపడతాం:ఎంఎల్ఏ ఇంటూరి


ప్రజాశక్తి - లింగసముద్రం: కాపు,బలిజ సోదరులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, అదేవిధంగా ఆ వర్గీయులకు ఒక కుటుంబ సభ్యునిగా వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామని కందుకూరు ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామంలోని బలిజపాలెంలో కీర్తిశేషులు అడపా. వెంకయ్య - పుల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని బలిజపాలెం గ్రామం లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బలిజపాలెం గ్రామస్తులు, స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండి పై ఎమ్మెల్యే నాగేశ్వర రావును ఊరేగించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.గతంలో మూత బడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏకు విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వేముల పార్వతి కి రూ.10,116 లు, ద్వితీయ బహుమతి పొందిన మైల రమా దేవికి రూ..7,116లు, తృతీయ బహుమతి పొందిన మాటూరి రజితకు రూ.5,116 అందజేశారు. ఈ బహుమతులను మొగిలిచర్ల సొసైటి మాజీ చైర్మన్ అడపా వెంకట్రావు బహుకరించారు.కార్యక్రమంలో ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, బింకం. శేషయ్య, బింకం నరేంద్ర, అడపా రంగయ్య, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



ఎడ్లబండిలో వస్తున్న ఎంఎల్ఏ ఇంటూరి

జన్మనిచ్చిన వారికి అండగా నిలవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, వారి రెక్కల కష్టం వల్లే అందరూ జీవితంలో పైకి వస్తారని.. అలాంటి తల్లిదండ్రులను ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. వృద్ధాప్యంలో వారికి అండగా ఉండడంతో పాటు, చనిపోయిన తర్వాత వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.తన కాలేజీ ఫ్రండ్స్ వెంకటేశ్వర్లు, సత్య నారాయణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు పాబోలు పున్నయ్య, పద్మావతి పేర్లపై చీరల పంపిణీ కార్యక్రమానికి కోటంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ చనిపోయిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని తన స్నేహితులు వెంకటేశ్వర్లు సత్యనారాయణలకు సూచించారు. తల్లిదండ్రులు కనిపించే దేవుళ్ళు అని, వారికి బతికి ఉన్నప్పుడు సేవ చేయడం, చనిపోయిన తర్వాత స్మరించు కోవడం బిడ్డల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండా ప్రవీణ్, కొవ్వూరపు బాలాజీ, అల్చూరి శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్వర్టుకు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని నరుకూరు మీదుగా సుమారు 25 గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై పెద్ద గండి పడింది. రోడ్డు కింద కల్వర్టర్ కుంగడంతో ఈ పరి స్థితి ఏర్పడింది. దాంతో వాహనాల రాకపోకలకు ఈ రో డ్డుపై ప్రయాణం అత్యంత ప్రమాదభరితంగా మారింది. ఈ ప్రాంతంలో రోడ్డు దెబ్బతిని నెల రోజులు కావస్తున్నా మరమ్మతులు చేపట్టే విషయంలో సంబంధిత శాఖ అధి కారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆగ్రహం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడు తూ ప్రమాదం జరిగితే అప్పుడు స్పందిస్తారా ? అంటూ ఆర్ అండ్ బి అధికారులను నిలదీశారు. వెంటనే రోడ్డు మరమ్మతులపై ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఉలవపాడులో తెప్పోత్సవం

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు లో కనుమ పండుగ సందర్భంగా నడిబొడ్డునఉన్న శ్రీ వేణుగోపాలస్వామి తెప్పోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేక పూలంకరణ, విద్యుత్ దీపాలు, మంగళ వాయిద్యాలు, వేదపండితుల నడుమ స్వామి వారు కోనేరులో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవాలయ ధర్మకర్తలు వారి సమక్షంలో మండల పరిసర గ్రామాల నుండి సంక్రాంతికి వచ్చిన బంధువులు, భక్తులు వందలాది మంది ఈ కార్యక్రమాన్ని కన్నుల విందుగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని కనుమ పండగ సందర్భంగా బుధవారం గుంటూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఆలయ ఈఓ కార్తీక్, చక్కా వెంకట కేశవరావులు ఉన్నారు.

దేవుని విగ్రహాలు ఊరేగింపు

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద కనుమ పండుగ సందర్భంగా పారి వేట అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. కందుకూరు పట్టణంలోని యువత దేవాలయాల నుండి ఊరేగిం పుతో అంకమ్మ దేవాలయం ప్రాంగ ణానికి చేరుకున్నాయి. భక్తులు దేవుళ్ళని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పారివేట కార్యక్రమాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు భారీగా చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు .కందుకూరు పట్టణానికి చెందిన శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ పార్వేట కార్యక్రమానికి విచ్చేసి దర్శించుకున్నారు.

మెడికల్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు గ్రామంలో మణికంఠ మెడికల్ అండ్ ఫ్యాన్సీ షాప్‌ను నిర్వాహకులు శ్రీరామ్ అవినాష్, బాలకృష్ణ ఆహ్వానం మేరకు బుధవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఘట్టమనేని లక్ష్మీ నరసింహ, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, లక్ష్మీ నరసింహ ఇతర నాయకులు పాల్గొన్నారు..



ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ

పలుచోట్ల రంగవల్లులు, క్రీడాపోటీలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని కాశీపాలెం శ్రీ భద్రావతి సమేత భావనాఋషి శ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పూర్వ డిప్యూటీ కలెక్టర్ మలవతు వెంకట సుధాకర్ మాట్లాడుతూ ముగ్గులు ఆరోగ్యాన్ని, సృజన, ప్రతిభని వెలికి తీస్తాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మలవతు వెంకట సుధాకర్, ధోనిపర్తి శ్రీహరి మల్లికార్జున, వంగర శ్రీనివాసులు, కాసుల వెంకటరమణయ్య, ఇష్టంశెట్టి సుబ్బయ్య, మేడా మనోజ్ నగదు బహుమతులతో పాటు స్టీల్ బాక్సులను అందజేశారు.



25వ డివిజన్‌లో

ప్రజాశక్తి-నెల్లూరు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 25వ డివిజన్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ యువకులు సంక్రాంతి పండుగ సందర్భంలో చెడు వ్యసనాలకు, దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ నిర్వహించే ఈ ఆటల పోటీలు బాగా ఉపయోగపడతాయన్నారు. ఈ డివిజన్లో 26 సంవత్సరాల నుంచి అనేక సెంటర్లో ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందన్నారు.కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, డివైఎఫ్ఐ అధ్యక్షులు టి.శ్రీనివాసులు, యు శ్రీనివాసులు, కొండా రవి, పల్లిపాటి పుల్లయ్య, బెల్లంకొండ రవి, రమణయ్య, శేషయ్య, ఎస్‌కే ఫిరోజ్, జి.సుబ్రహ్మణ్యం, సురేంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.



కందుకూరులోని సుందరయ్య నగర్‌లో

ప్రజాశక్తి-కందుకూరు: సుందరయ్య నగర్‌లో కనుమ పండగ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆట పోటీలు జరిగిగాయి. ఈ ఆటల పోటీలలో ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లిక ,ఎం పద్మ ,సిఐటియు ఎస్ ఏ గౌస్, కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నరసింహ పాల్గొని పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు



23వ డివిజన్‌లో

ప్రజాశక్తి-గుడ్లూరు :గుడ్లూరు గంధర్వ గిరిజన కాలనీలో డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు అందర్నీ ఆకట్టుకున్నాయి. గిరిజనులు పాల్గొన వివిధ రకాల క్రీడలను గ్రామస్తులు తిలకించి అభినందించారు. దురాలవాట్లకి దూరంగా ఉంచేందుకు డివైఎఫ్ఐ సిఐటి ఆధ్వర్యంలో గంధర్వ గిరిజన కాలనీలో క్రీడలో నిర్వహించడం పట్ల సిఐ నిర్వహకులను అభినందించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరు 40 మంది విజేతలకి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి జాలయ్య. కొట్టే వెంకయ్య, మహిళా సంఘం నాయకురాలు ఎస్ విజయలక్ష్మి, రామకృష్ణయ్య, కొమరగిరి అంజయ్య, నాగేశ్వరరావు, పాలక్రిష్ణ, నాగేశ్వరరావు, అనూష పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు: సంక్రాంతి పర్వదినోత్సవాలను పురస్కరించుకోని 23వ డివిజన్లో సుందరయ్య నగర్ ఏబి బ్లాక్‌లో మౌర్య నగర్ ప్రాంతాలలో సిపిఎం శాఖ కార్యదర్శి ఒంగోలు సుధీర్ ఆధ్వర్యంలో క్రీడా, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు సుమారు 150 మంది పాల్గొని రంగవల్లులు వేశారు. ఇక చిన్న పిల్లలకి రన్నింగ్ రేస్, లెమన్ స్పూన్ ,మ్యూజికల్ చైర్స్ ,స్లో సైక్లింగ్ ఆటలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభను కనపరిచి విజేతలుగా నిలిచిన వారికి సిపిఎం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, పడారుపల్లి కార్యదర్శి కాకు కామయ్య, పార్టీ సభ్యులు గంగుల సునీల్ ,తుమ్మల మదన్, కటికాల వెంకటసుబ్బయ్య, భవనాసి మురళీమోహన్, నకరం గంగాధర్ ,మహిళా సంఘం నాయకురాలు షాహినా బేగం, ఏబీ శాఖ మహిళా కార్యదర్శి తేరే అమ్ములు , మహిళా సంఘం నాయకురాలు ఒంగోలు రమాదేవి, కరణం యాదవల్లి, షిరిన్ ,రిజ్వానా , యువజన సంఘం నాయకులు రవి ,పవన్ , యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రిపాడులో...

పలుచోట్ల రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిక్కవరంలో సంక్రాంతి సందర్భంగా ఇనకుర్తి నాగార్జున జ్ఞాపకార్థం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, ఎస్ఐ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా యువత ఎటువంటి చెడు వ్యసనాలు జోలికి పోకుండా ఇటువంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రాణప్రాయంలో ఉన్నవారికి అవసరమైనరక్తాన్ని ఇవ్వడం ద్వారా వారి ప్రాణాలను కాపాడడానికి అవకాశం ఉంటుందన్నారు. యువత రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రక్తదానం చేయడంపై ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవన్నారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు అధికంగా పాల్గొన్నారు. రక్తదానంపై అవగాహన కల్పించిన రక్తదాతలకు నిర్వాహకులకు వారు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, రవీంద్రబాబు, నారాయణస్వామి, యువత పాల్గొన్నారు.

జలదంకిలో...

ప్రజాశక్తి-జలదంకి : సంక్రాంతి పండుగ సందర్భంగా ఐ కేర్ మిషన్, జలదంకి జెమ్స్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కావలి వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ కేర్ మిషన్ అధ్యక్షుడు వడ్డె శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 17యేళ్లుగా జలదంకి యువకులు, సాఫ్ట్‌వేర్, ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరు కలిసి ఇతరులకు ప్రాణదానం చేసే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విశేషమని, ఇలా గ్రామాలలో అందరు రక్తదానం చేయడం ద్వారా మరొకరి జీవితాల్లో వెలుగు నింపుతున్నారన్నారు. జలదంకి జెమ్స్ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతిసారి సంక్రాంతి పండుగ మాత్రం జలదంకిలో రక్తదాన శిబిరంతో మొదలవుతుందన్నారు. మొత్తం 24మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో జలదంకి మండల రెడ్‌క్రాస్ కోశాధికారి పువ్వాడ సురేష్‌కుమార్, జలదంకి జేమ్స్ నిర్వాహకులు, వల్లంరెడ్డి బాబుల్ రెడ్డి, వల్లంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రామాల శ్రీకాంత్ రెడ్డి, పులుగుంట మహేష్ రెడ్డి, పులిమి రఘునాథ రెడ్డి, వేలమూరి సోమశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వల్లంరెడ్డి జగదీష్, సునీల్ కుమార్ రెడ్డి, దండా నిరంజన్ రెడ్డి, పెట్లూరి ప్రభాకర్, శ్రావణ్ కుమార్, మనోజ్‌కుమార్, రెడ్‌క్రాస్ సిబ్బంది శేషమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



వింజమూరులో...

ప్రజాశక్తి-వింజమూరు : మండల కేంద్రమైన వింజమూరులో ఆదివారం శ్రీ వివేకానంద కాలేజీ ఆవరణలో వీరదిమ్మ మనోహర్, బుర్ర వంశీ జ్ఞాపకార్థం వింజమూరు రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ వైద్యబృందం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఉదయం నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 182మంది యువకులు మహిళలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న రక్తదాతలందరికీ సర్టిఫికెట్లు, పండ్లు, జ్యూస్ ప్యాకెట్లు సరఫరా చేశారు. రక్తదానం చేసిన సభ్యులందరినీ వింజమూరు రెడ్‌క్రాస్ యూనిట్ సభ్యులందరూ అభినందించారు. అనంతరం మండల రెడ్‌క్రాస్ యూనిట్ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కమిటీలు పాల్గొన్న లైఫ్ మెంబర్స్ అందరూ ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నెల్లూరు రెడ్‌క్రాస్ యూనిట్ చైర్మన్ వి.భాస్కర్ రెడ్డి, టి నారరెడ్డి రెడ్‌క్రాస్ చైర్మన్ ఎ.గోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కె.వి.రత్నం, ప్రధాన కార్యదర్శి శివకోటిరెడ్డి, ట్రెజరర్ కృష్ణారెడ్డి, కమిటీ మెంబర్లు, రెడ్‌క్రాస్ సభ్యులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



టిడిపి శాశ్వత సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి మండల అధ్యక్షులు, మాజీ ఎఎంసి చైర్మన్ చంద్ర మధుసూదనరావు, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పిలుపు మేరకు టిడిపికి శాశ్వత సభ్యత్వం తీసుకొని మండలానికి ఆదర్శంగా నిలిచారు. టిడిపి సభ్యత్వం ప్రధాన నాయకులు స్వీకరించడంతో ఇదర్శా ప్రజలు సభ్యత్వంపై మరింత ఆసక్తి చూపుతారని శాసనసభ్యులు ఇచ్చిన సూచన మేరకు ఆయన శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ భారతదేశంలోనే సభ్యత్వానికి ఇన్సూరెన్స్ ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త కూడా నష్టపోకుండా ఉండాలన్న నినాదంతో ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాశ్వత సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికి జీవితబీమా ఉన్నట్లు అని గుర్తుంచుకోవాలని ఈ విషయం ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకెళ్లాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందన్నారు. వరికుంటపాడు మండల ప్రజలకు ఆదర్శంగా తాను మొట్టమొదటిగా సభ్యత్వం తీసుకున్నట్టు ఆయన స్పష్టం చేశారు.



ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆదరణ కేంద్రంలో బెంగుళూరు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్ రావూరి మహేష్, సంధ్య కుమారుడు యస్మిత్, మిన్ను జన్మదిన సందర్భంగా ఆదరణ కేంద్రంలో అన్నదానం కేక్ కట్ చేసి పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి భవాని మాట్లాడుతూ తమ మనవడు యస్మిత్ జన్మదిన వేడుకలు ఆదరణ కేంద్రంలో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న యస్మిత్ తల్లిదండ్రులు మహేష్ సంధ్యలను అభినందిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో యస్మిత్ మేనమామలు శ్రావణ్, శరత్, తాత కట్టిపల్లి ప్రసాద్, అమ్మమ్మ భాగ్యలక్ష్మి, కావ్య, దివ్య ప్రణీత్, ఆదరణ కేంద్రం వ్యవస్థాపకరాలు భవాని, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

సంక్రాంతి సందర్భంగా కచ్చిరదేవరపల్లిలో బొల్లినేని శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రభాకర్, తారక్, అశోక్‌కుమార్ 300మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. లింగంగుంటలో మాజీ డిసిసి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి 400మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు నిర్మాణం జరిగేనా..!

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలంలో పలు గ్రామాలను కలిపే రింగ్‌రోడ్డు నిర్మాణం జరిగేనా.. అని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నించారు. ఎన్నో యేళ్లుగా ఈ సమస్య అలానే ఉండడం ఏంటో అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో ఇంకెప్పటికి బాగుపడుతుందో అని వారు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని రామాపురం పంచాయతీ పరిధిలోని రామాపురం, కాకొల్లువారిపల్లి, హుస్సేన్‌నగర్ గ్రామాలతో పాటు మూడు కాలనీలు ఉండగా వీటి పరిధిలో సుమారు 700 గృహాలు ఉన్నాయి. 565 జాతీయ రహదారిలో కాకొల్లువారిపల్లి స్టేజీ నుండి కాకొల్లువారిపల్లి, బిసి, ఎస్‌సి, కాలనీ, హుస్సేన్ నగర్ మీదుగా రామాపురం స్టేజ్ 565 జాతీయ రహదారి వరకు ఆయాగ్రామాలను కలుపుతూ ఆరు కిలోమీటర్ల పొడవున మట్టి రింగు రోడ్డు కలదు. సుమారు నలభై యేళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు తారురోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను, పాలకులను కోరుతున్నా ఫలితం లేకపోయింది. 15యేళ్లుగా ఈ రోడ్డుకు తట్ట మట్టి పోసిన పాపాన పోలేదు. పాలకులు మారుతున్నారు.. ప్రభుత్వాలు మారుతున్నాయి.. గ్రామస్తులు మాత్రం వేడుకొంటూనే ఉన్నారు. 15యేళ్ల క్రితం అప్పటి మంత్రి మాదాల జానకి రామయ్య మంత్రిగా ఉన్న సమయంలో ఈ రోడ్డు గ్రావెల్ రోడ్డుగా మార్చి బాగు



అధ్వానంగా ఉన్న రోడ్డు

చేశారు. అప్పటినుంచి నేటి వరకు ఎటువంటి మరమ్మతులు పనులు చేయలేదు. అందువల్ల ఎక్కడకక్కడ గోతులు మాయంగా తయారైంది. ఇక వర్షం పడితే ఆ దారిన ప్రయాణం నరకం. రోడ్డు మొత్తం గుంతలమయంగా మారడంతో ఆ సమయాల్లో వాహనాల్లో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్లాలంటే రోడ్డు సరిగా లేకపోవడంతో కనీసం 108 వాహనం కూడా రాలేని పరిస్థితి అని అక్కడ ప్రజలు వాపోతున్నారు. గర్భిణీలను ఆటోలో ఆస్పత్రులకు తీసుకువెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆయా గ్రామాలను కలిపే మట్టి రింగు రోడ్డుకు తారు రోడ్డు సౌకర్యం కల్పించి రింగురోడ్డుకు మోక్షం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజల కోరుతున్నారు.

108 వాహనం కూడా రావడం లేదు..

దారపనేని చెన్నా రాయుడు, హుస్సేన్ నగర్ గ్రామం



రోడ్డు సరిగా లేక పోవడంతో 108 వాహనం కూడా సక్రమంగా రావడం లేదు. గర్భిణులు, అత్యవసర చికిత్స పేషెంట్లు ఆటోలో తీసుకువెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తారు రోడ్డు ఏర్పాటు చేయాలి.

రాకపోకలకు ఇబ్బంది..

షేక్.జిలాని భాషా, హుస్సేన్ నగర్ గ్రామం



రోడ్డు బాగాలేదు. చాలా అధ్వానంగా ఉంది. గోతులు పడినందు వల్ల రాకపోకలు చేయలేకపోతున్నాము. వర్షం పడిన సమయాలలో రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ద్విచక్ర వాహనాలు సైతం వెలుతూ వెళుతూ పడిపోయిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అధికారులు స్పందించి మట్టి రోడ్డుకు తారు రోడ్డు వేయాలని వేడుకుంటున్నాము.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మిస్తా..

- ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేనివిధంగా వైకుంఠపురం వద్ద ఫ్లైఓవర్‌కు బదులుగా అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మిస్తామని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కలుగోలమ్మ తిరునాళ్ళలో భాగంగా సోమవారం రాత్రి ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలోనిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గ్రామదేవత కలుగోళశాంభవి ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు లభిస్తే వచ్చే జనవరిలోపు వైకుంఠపురం వద్ద అండర్‌పాస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అండర్ పాస్ నిర్మించడం వల్ల ఉత్సవాలు, జాతరలకు ఎలాంటి ఇబ్బందులు కూడా ఉండవన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ, లోకేష్ ఆశీస్సులతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు తనవెంట ఉన్నారన్న నమ్మకంతో చంద్రబాబు అడిగిన వనరులు అన్నీ సమకూరుస్తున్నారని తెలిపారు. ప్రజలు వేసిన ఓటు వృథా కాకుండా మంచిపాలన అందిస్తానని, కావలిని కాపు కాస్తానని తెలిపారు. ఉత్సవాల సమయంలో ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాన్ని అందిస్తున్న ఫ్రెండ్లీ యూత్‌ను ఎంఎల్‌ఎ అభినందించారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జలదంకి



ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణక్రాకలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఆ గ్రామానికి చెందిన కావలి మాజీ ఎంఎల్‌ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంక్రాంతి సంబరాలలో ముఖ్య అతిథులుగా కావలి, ఉదయగిరి ఎంఎల్‌ఎలతో పాటు ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామిక, కర్షక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే దినపత్రిక ప్రజాశక్తి అని వారు కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా వెలుగుపరచడంతో పాటు ప్రభుత్వాలను నిలదీయడంలో కూడా ప్రజాశక్తి ముందంజలో ఉంటుందన్నారు.

పార్కు గతి ఇంతేనా..

- ఉన్నది పోయే.. కొత్తది లేదాయే..

ప్రజాశక్తి-కందుకూరు



ఈ పార్కు గతి ఇంతేనా... ఉన్నది పోయింది.. కొత్తది లేదు ..రూ.50 లక్షలు మంజూరయ్యింది... రూ.10 లక్షలు ఖర్చు చేశారు.. పార్కు గతి మాత్రం మారలేదు.. పట్టణంలోని దివి లింగయ్య నాయుడు పార్క్ పాలకులు..అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో దివి లింగయ్య నాయుడు పార్కుని అన్ని హంగులతో నిర్మించాలని సదుద్దేశంతో అప్పటి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి 50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. టెండర్ల కార్యక్రమం పూర్తయింది. కాంట్రాక్టర్ రంగ ప్రవేశం చేసి అప్పటివరకు ఉన్న చెట్లు ,సిమెంట్ బల్లలతో చల్లటి వాతావరణం కల్పిస్తున్న పార్కుని పూర్తిగా తొలగించి వేశారు. దశాబ్దాలు నాటి చెట్లను ఆనవాళు లేకుండా చేశారు.చక్కటి పార్కు నిర్మిస్తారని ప్రజలు భావించారు. ఎన్నికల నాటికి పార్కు నిర్మాణ పనులు పూర్తికాలేదు. రెండేళ్లగా పార్కుని నిర్మించకుండా వదిలివేయడంతో చిల్ల చెట్లు ,పిచ్చి మొక్కల మొలిచాయి. కొత్త ప్రభుత్వ హయాంలో అయినా ఈ పార్కు నిర్మాణం జరుగుతుందని ప్రజలు భావించారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడి ఎడు నెలలైనా పార్కు నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. కొత్తది లేకపోగా ఉన్నది పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ పార్కు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. పాత తరాలకు ఆనవాళ్లుగా ఉన్న ఈ పార్కును పాలకులు పట్టించుకొని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్కు కాంట్రాక్టు పనులు చేజిక్కించుకున్న వ్యక్తి ప్రస్తుతం అధికార పార్టీలో ఎమ్మెల్యేకి అనుకూలంగానే కొనసాగుతున్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈ పార్కు విషయంలో చర్యలు తీసుకొని నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. కందుకూరు పట్టణంలో ముత్యాలగుంట వద్ద ఉన్న చిల్డ్రన్స్ పార్క్ అందరికీ ప్రస్తుతం ఉపయోగపడుతుంది. పేరుకు చిల్డ్రన్స్ పార్క్ అయినా పెద్దలు కూడా ఆ పార్కులోనే సేదతీరుతున్నారు. నిత్యం వందల నుంచి వేలమంది ఈ పార్క్ ని ఉపయోగించుకుంటున్నారు. కొత్తగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కే అనూష పార్కు వద్దకు ఒక్కసారి వచ్చి చూసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

మహిళలు అన్నిరంగాల్లోనూ ముందుండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మహిళలు అత్యంత ప్రతిభావంతులు అని అన్నిరంగాలలో స్త్రీలు రాణించాలని ఎంపిపి మూలే పద్మజవినయ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా మండల పరిధిలో నిర్వహిస్తున్న ముగ్గులు వివిధ రకాల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ న్యాయనిర్ణేతల నిర్ణయం మేరకు గుడినెరవ గ్రామంలో బాలిబోయిన అంజలి మొదటి బహుమతిగా ఎంపిక కావడంతో ఆమెకు ఎలక్ట్రికల్ గ్రైండర్‌ను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు యాదవ్, ఎంపిటిసిలు అంబటి భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి తిరుపతయ్య, వైసిపి మండల అధ్యక్షులు సిఎం ఓబుల్ రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు గోగుల వెంగళరెడ్డి వీరారెడ్డి, ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజలు సంతోషంగా ఉండాలి

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గ ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం విడవలూరు మండలం రామతీర్థం సమీపంలోని వెంకట నారాయణపురంలో మత్స్యకార కుటుంబాలతో కలిసి ఆమె కనుమ పండుగ సందర్భంగా నిర్వహించే పోలేరమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా తలపై పొంగలి కుండ పెట్టుకొని పోలేరమ్మ అమ్మకు సమర్పించి అమ్మవారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను భారీ మెజారిటీ ఎంఎల్‌ఏగా గెలవడంలో మత్స్యకార సోదర సోదరీమణులు కృషి ఉందన్నారు. రామతీర్థం నుంచే తాను తొలి ఎన్నికల ప్రచారం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రైతులు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజానీకానికి ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు, మత్స్యకార కులపెద్దలు, పెద్ద కాపులు, తదితరులు పాల్గొన్నారు.



పొంగలి కుండ తీసుకెళుతున్న ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి

డి.ఆర్. వర్ధంతి

ప్రజాశక్తి-కావలి

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని దొడ్ల రామచంద్రారెడ్డి స్థూపంవద్ద బుధవారం డాక్టర్ డి.ఆర్. 15వ వర్ధంతి సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళుల ర్పించారు. తొలుత విశ్వదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి ప్రసంగిస్తూ డి.ఆర్. పేదల పక్షపాతి అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విద్య ఒక్కటే మార్గమని నమ్మి ఆచరించి చూపించిన మహానుభావుడు అని గుర్తు చేసుకు న్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు ప్రసంగిస్తూ దేశం నలుమూలల్లో ఉన్న గొప్పగొప్ప అధ్యాపకుల ను ఏరికోరి విశ్వోదయకు రప్పించి సంస్థ అభివద్ధికి జీవితాంతం పాటుపడ్డారని తెలియజేశారు. స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ రాయి మాల్యాద్రి డిఆర్‌ను మననం చేసుకుంటూ జవహర్ భారతిలో చదువుకొని తమ లక్ష్యాలను చేరుకున్న విద్యార్థులు వేలమంది దేశ విదేశాల్లో గౌరవప్రదమైన జీవితాన్ని సాగిస్తున్నారని ఇదంతా డిఆర్ కృషి ఫలితమేనని తెలియజేశారు. కార్యక్రమంలో లక్ష్మీవినయకుమార్ రెడ్డి, సి.శారద, డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎం.చంద్రశేఖర్, డాక్టర్ డి.వెంకట్రావు, నల్లూరి రామకృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



డి.ఆర్. స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది



ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శక్తిపీఠమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో జరగబోవు మహా కుంభాభిషేకానికి నూతన జీవధ్వజం, కాలభైరవ స్వామి పరివార దేవత విగ్రహ ప్రతిష్ట, మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని, నియోజకవర్గంలోని అమ్మవారి భక్తులందరూ పాల్గొనాని కోరారు. ఫిబ్రవరి 2వ తేదీ మహా కుంభాభిషేక కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొనున్నని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, గంగపట్నం యువ నాయకుడు పెనుబల్లి కృష్ణ చైతన్య, పొన్నూరు చెంచుకిషోర్‌బాబు, దేవిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దండిగుంట వంశీకృష్ణ, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తాతా శ్రీనివాసరావు, దేవస్థానం ప్రధాన పూజారి నూతలపాటి అనిల్ శర్మ, గంగపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకటయ్య మృతి టిడిపికి లోటు

ప్రజాశక్తి-ఉదయగిరి



సీతారాంపురం మండలం సీనియర్ టిడిపి నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు సర్పంచ్ వెంగల్‌శెట్టి వెంకటయ్య మృతి టిడిపికి లోటు అని మండల బిసిసెల్ అధ్యక్షులు బడబాగ్ని నరసింహారాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ టిడిపిని స్థాపించినప్పటి నుంచి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. నాయకులకు కార్యకర్తలకు అనుసంధాన కర్తగా ఎన్నో సమస్యలు పరిష్కరించారన్నారు. పార్టీ పరంగా వ్యక్తిగతంగా తనకు సూచనలు ఎంతో సాయం అందించారన్నారు. అనంతరం వెంకటయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ముందుగా మృతదేహాన్ని సందర్శించి నరసింహారాజు కన్నీటి పర్వతులయ్యారు.



వరకవిపూడిలో నీటి సంక్షోభం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బరితెగించిన ఓ రొయ్యల పాలనా సంస్థ ప్రతి రోజూ లక్షలాది లీటర్ల భూగర్భ జలాల దోపిడీకి పాల్పడుతోంది. ఫలితంగా సంబంధిత గ్రామ పంచాయతీలో అటు సాగు,తాగు నీటి సంక్షోభం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామ పరిధిలోని తాపర్ వాటర్ బేస్ అనే (రొయ్యల ప్రాసెసింగ్) సంస్థ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా భూగర్భ జలాలను తోడేస్తోంది. ఫలితంగా వరకవిపూడి పంచాయతీలో నీటి ఎద్దడి ఏర్పడింది. భూగర్భ జల వనరుల శాఖ ఇచ్చిన అనుమతి మేరకు వాటర్ బేస్ తమ కంపెనీ ప్రాంగణంలో నుంచి మాత్రమే అదీ కేవలం 37 (కె.ఎల్.డి) కిలో లీటర్ పర్ డే అంటే 37,000 లీటర్లు మాత్రమే వినియోగించుకోవాలి. భూగర్భ జల వనరుల శాఖ ఇచ్చిన ఆదేశాలను బేఖాతర్ చేసి వాటర్ బేస్ యాజమాన్యం ఏకంగా 500 కె.ఎల్.డి అంటే 5 లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తోంది. రోజుకు కేవలం 37వేల లీటర్ల నీటికి మాత్రమే అనుమతులు మంజూరు చేస్తే వాటర్ బేస్ యాజమాన్యం ప్రతిరోజూ అదనంగా 4 లక్షల 63వేల లీటర్ల నీటి దోపిడీని చేస్తుండడం గమనార్హం. ఎటువంటి అనుమతుల్లేకుండా వాటర్ బేస్ సంస్థ యా జమాన్యం వ్యవసాయ భూముల్లో నుంచి భూగర్భ జలాలను విచ్చల విడిగా తోడేస్తోంది. వాటర్ బేస్ కంపెనీపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి సంబంధిత శాఖల అధికారులు ఏ మాత్రమూ పట్టించుకోవడంపై పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి.కలెక్టర్ జోక్యం చేసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో అటు తాగునీటి కోసం ప్రజలు, ఇటు సాగునీటి కోసం రైతులు అల్లాడి పోయే ప్రమాదం పొంచి ఉందని పంచాయతీ పాలకవర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది.


తాబేళ్ల మృతి తీవ్ర విచారకరం

ప్రజాశక్తి-కావలి

జీవకారుణ్యం లేక వలలకు చిక్కుకున్న వందలకొద్దీ తాబేళ్ళను జాలర్లు కాపాడక పోవడంతో తుమ్మలపెంట బీచ్‌లో నిస్సహాయంతో తాబేళ్లమరణించడంపై 'కలయిక విజ్ఞాన కేంద్రం' కన్వీనర్లు జి.రాంప్రసాద్, ఇలింద్ర లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మలపెంట సముద్రతీరానికి వెళ్లి ప్రత్యక్షంగా చూడటం, మరణిస్తున్న తాబేళ్ళను కాపాడమని కోరినా.. అక్కడ ఎవ్వరూ ముందుకు రాకపోవడం చేసి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రతి డిసెంబర్‌లో సంతానోత్పత్తి కోసం ఉభయచరాల్లో భాగమైన తాబేళ్లు సముద్రతీరానికి రావడం ప్రకృతి సహజమన్నారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఈ భూమిపై నివసించే ప్రతిఒక్క వ్యక్తిదీ అన్నారు. కానీ జాలర్లు తమవృత్తిలో భాగంగా చేపలు పట్టడానికి వలలు వేస్తే, ఆ వలలో తాబేళ్ల చిక్కుకున్నపుడు వాటిని దయతో వల నుండి తప్పించి వదలక, వాటికి రక్తగాయాలయ్యేలా వల నుండి విసరికొట్టడంతో వందలాది తాబేళ్లు ఊపిరి విడుస్తున్నాయని తెలిపారు. తాము చూడలేక జాలర్లను, బీచ్‌కి వచ్చిన వాళ్లను రక్షిద్దాం.. రమ్మని బతిమాలినా.." అవి ఎటూ చనిపోతాయి, మనమేమీ చెయ్యలేము" అని నిర్లక్ష్యంగా జవాబు చెప్పి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. ఒక తాబేలు తలపై ఇనుప రాడ్‌తో కొట్టిన గాయం నుండి రక్తం వస్తుంటే, దానిని తెచ్చి, చల్లని వస్త్రంపై సేదతీరేలా చేసి ఫిషరీస్ సంస్థకు, రెహాబిటేషన్ కేంద్రానికి ఫోన్ చేస్తే వారు, రెండు గంటల తర్వాత వచ్చి కాపాడారని తెలిపారు. ఈ విషయమై సాయం చేసిన కావలి పశువైద్యులకు రామ్‌ప్రసాద్ లావణ్య ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకృతిలోని జీవరాశులను కాపాడి ప్రకృతి సమతుల్యతను కాపాడే బాధ్యతను తీసుకునేలా హెచ్చరిక చేస్తూ, మత్స్యకార శాఖ అధికారులకు, ఎంఎల్‌ఎ, ఆర్‌డిఒ తగు ఆదేశాలిచ్చి జల - ఉభయచర జీవులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. అన్ని జీవరాశులు ఉండాల్సిన సంఖ్యలో ఉంటేనే ప్రకృతి కాపాడబడుతుందని ప్రతి పౌరుడూ తెలుసుకోవాలన్నారు.



తాబేలు దీన పరిస్థితిని పరిశీలిస్తున్న కలయిక విజ్ఞాన కేంద్రం కన్వీనర్లు లావణ్య, జి.రాంప్రసాద్



పట్టువస్త్రాలు అందజేత

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారికి, గోదాదేవికి, విష్వక్సేనుడికి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నడిమూరుకు చెందిన యల్లాల చిన్న వెంకటరెడ్డి - పుల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు యల్లాల శ్రీనివాసులు రెడ్డి - పద్మావతమ్మ, యల్లాల రఘురామిరెడ్డి -రజని, ప్రొఫెసర్ వై.వి . రామిరెడ్డి- మంజుల పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గణపం రమణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, మనోజ్, అనిల్, పునీత్, రిత్విక్, ఇతర భక్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో ఫైర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్‌ఎకు ఫైర్ యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని తెలిపారు. ఇళ్లు లేని ప్రతిఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతిరోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే పోటీలు నిర్వహించాలని, అందరి మన్ననలు పొందాలని కోరారు.



విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-మర్రిపాడు

సంక్రాంతి సందర్భంగా మండల వ్యాప్తంగా యువకులు పలు క్రీడా పోటీలను నిర్వహించారు. నందవరంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలో వెంగంపల్లి జట్టుపై మర్రిపాడు వాలీబాల్ జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన మర్రిపాడు జట్టుకు రూ.4116 లను నిర్వాహకులు అందజేసి అభినందన తెలియజేశారు. తిక్కవరంలో మహిళలకు నిర్వహించిన ముగ్గులు పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ బహుమతులు అందజేశారు. అలాగే మర్రిపాడు చుంచులూరు, ఉమాపల్లి గ్రామాలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.



బహుమతి అందజేస్తున్న దృశ్యం